www.prajasakti.com

ప్రజాశక్తి

గురువారం 2 మార్చి 2023

5

తూర్పుగోదావరి



హివాగా బ్యూటీ సెలూన్ ప్రారంభం

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

దేశంలోనే బ్యూటీ సెలూన్ రంగంలో పేరెన్నిక గన్న 'హివాగా' రాజమహేంద్రవరం దానవాయిపేటలో తన 4వ షోరూమ్‌ను బుధవారం ఘనంగా ప్రారంభించినట్టు సంస్థ సిఇఒ హరితారెడ్డి వెల్లడించారు. ఈ కార్యక్రమానికి రుడా చైర్‌పర్సన్ మేడపాటి షర్మిళారెడ్డి, వైసిపి యువ నాయకుడు జక్కంపూడి గణేష్, రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షుడు కె.త్రినాథరెడ్డి, వైసిపి మాజీ ఫ్లోర్ లీడర్ పోలు విజయలక్ష్మి, పలువురు నగర ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన మీడియా సమావేశంలో సిఇఒ హరితారెడ్డి మాట్లాడుతూ బ్యూటీ సేవలతో పాటు ప్రత్యేకంగా హెయిర్, స్కిన్ ట్రీట్‌మెంట్, జీవిత కాల సేవలు కూడా అందుబాటులో ఉన్నాయని తెలిపారు. సంస్థ చైర్మన్ సత్తి రామ్మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గ్రామ సింహాల వీరంగం

- గాయాల బారిన ప్రజలు
- ఉదాసీనంగా అధికారులు

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం ప్రతినిధి

జిల్లాలో వీధికుక్కలు స్వైరవిహారం చేస్తున్నాయి. ఒంటరిగా వెళ్లేవారు, ద్విచక్ర వాహనదారులను తరుముతున్నాయి. భయంతో వీటి నుంచి తప్పించుకునే క్రమంలో వాహనదారులు కిందపడి గాయపడుతున్నారు. మరికొందరు కుక్కకాటుకు గురవుతున్నారు. కార్పొరేషన్‌లోనే 52 డివిజన్లు ఉన్నాయి. ఒక్కో డివిజన్‌లో సుమారు 80 నుంచి 100 కుక్కల వరకు ఉంటాయని అంచనాగా తెలుస్తోంది. ఈ లెక్కన నగరంలోనే 5 వేల కుక్కల వరకు ఉంటాయి. కుక్కకాటు కారణంగా ప్రత్యక్షంగా గాయపడిన వారు కొందరైతే, కుక్కలు తరమడంతో అదుపు తప్పి బైక్‌పై నుంచి క్షతగాత్రులుగా మిగిలిన వారు కొందరున్నారు. ఇటీవల హైద్రాబాద్‌లో రోడ్డు దాటుతున్న బాలుడిని కుక్కలు చుట్టుముట్టి పగబట్టినట్లుగా కొరికి చంపేసిన విషయం విధితమే. అటువంటి అమానవీయ ఘటనలు చోటు చేసుకోకుండా అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టాలి.



కుక్కల నియంత్రణకు చర్యలు ఏవి

పల్లె, పట్టణం తేడా లేకుండా జిల్లాలోనూ కుక్కలు గుంపులుగా వెంటపడుతున్నాయి. గతంలో వీధి కుక్కల నియంత్రణకు నగర కార్పొరేషన్‌లు ప్రత్యేక చర్యలు చేపట్టేవి. కుని ఆపరేషన్ల ద్వారా కొంత మేర కట్టడి చేసేవారు. ప్రస్తుతం ఆ పరిస్థితులు ఎక్కడా కన్పించడం లేదు. దీంతో పనులకు వెళ్లిన రాత్రివేళ ఇంటికి రావాలన్నా, తెల్లవారుజామున వాకింగ్‌కు వెళ్లాలన్నా భయపడే పరిస్థితి. రాత్రివేళల్లో వీధిలైట్ల కింద, కొత్తగా నిర్మిస్తున్న ఇళ్లవద్ద గుంపులు గుంపులుగా ఉంటున్నాయి. అటుగా వచ్చేవారిని చూసి అరుస్తూ వెంటపడుతున్నాయి. చికెన్, మటన్‌షాపుల వద్ద వ్యర్థాలను తింటూ అక్కడే పడుంటాయి. రోడ్లపై వాహనాల్లో వెళ్ళేవారిని వెంబడిస్తున్నాయి. ఇక, గ్రామాల్లో కుక్కకాటుకు గొర్రెలు, మేకలు, కోళ్లు బలవుతున్నాయి.

అనర్థం జరిగితే కానీ పట్టించుకోరా?

నగరపాలక సంస్థతో పాటు అన్ని మున్సిపాలిటీల్లోనూ వెటర్నరీ డాక్టర్ ఉండాలి. వీధి కుక్కలకు సిజేరియన్లు చేయాలి. జిల్లాలో ఏ మున్సిపాలిటీలోనూ వెటర్నరీ డాక్టర్లు లేరు. గతంలో ఉమ్మడి జిల్లాగా ఉన్నప్పుడు ఆస్పత్రి నుంచి వ్యాన్‌ను రప్పించి కుక్కలను పట్టి సిజేరియన్ చేసేవారు. ఏడాదికిగాపై ఒక్క కుక్కకు కూడా సిజేరియన్ చేయలేదని సమాచారం. ఇప్పటికైనా అధికారులు వీధి కుక్కల నియంత్రణకు చర్యలు చేపట్టాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

మార్చి నుంచి మెగా డ్రైవర్ నిర్వహిస్తున్నాము

రాజమహేంద్రవరం కార్పొరేషన్ పరిధిలో 25000 వీధి కుక్కలు ఉన్నాయి. కుక్కలను ఇతర ప్రాంతాలకు తరలించడం లేదా చంపడం వంటివి చేయకూడదు. వీటిలో ఇప్పటి వరకూ 11000 కుక్కలకు సిజేరియన్ చేశాము. మిగిలిన 14000 కుక్కలకు సిజేరియన్ చేయించేందుకు యాక్షన్ ప్లాన్ రూపొందించాము. వెటర్నరీ డిపార్ట్‌మెంట్ నుంచి ఏడుగురు డాక్టర్లను డిప్యుటేషన్‌పై ఇచ్చారు. మార్చి నుంచి ప్రతి వారం మెగా డ్రైవ్ నిర్వహించి వారానికి 100 చొప్పున సిజేరియన్‌లు చేపట్టనున్నాం.

- డాక్టర్ వినూత్న,
మెడికల్ ఆఫీసర్, రాజమహేంద్రవరం కార్పొరేషన్.

అందుబాటులో వ్యాక్సిన్లు


జిల్లాలోని 32 పిహెచ్‌సి, 15 యుహెచ్‌సిల్లో కుక్కకాటుకు మందులు ఉన్నాయి. గతంలో యాంటీ రేబిస్ వ్యాక్సిన్ (ఎఆర్‌వి) ఉండేది కాదు. ప్రస్తుతం అవి కూడా అందుబాటులో ఉన్నాయి. కుక్క కరిచినా.. గోళ్లతో గీకినట్లు అనిపించినా డాక్టర్ల సలహాలు తీసుకోవాలి. అవసరమైతే వ్యాక్సిన్ వేసుకోవాలి.

ఎ.వెంకటేశ్వరరావు, డిఎంహెచ్‌ఒ, తూర్పుగోదావరి జిల్లా.

ఎంఎల్‌ఎ కుమార్తె రిసెప్షన్‌లో సిఎం జగన్

ప్రజాశక్తి-నిడదవోలు

నిడదవోలు ఎంఎల్‌ఎ జి.శ్రీనివాస్ నాయుడు కుమార్తె రిషప్షన్ వేడుకలో ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్ రెడ్డి బుధవారం పాల్గొన్నారు. నిడదవోలు సుబ్బరాజుపేట వద్ద ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ వద్ద సిఎం జగన్‌కు ఎంఎల్‌ఎ జి.శ్రీనివాస్‌నాయుడు, జిల్లా కలెక్టర్ మాధవీలత, ఎస్‌పి సుధీర్‌కుమార్, మంత్రులు చెల్లుబోయిన వేణుగోపాల కృష్ణ, కొట్టు సత్యనారాయణ, తానేటి వనిత, ప్రభుత్వ విప్ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు, మహిళా కమిషన్ చైర్‌పర్సన్ వాసిరెడ్డి పద్మ, జెడ్‌పి చైర్మన్‌లు విప్పర్తి వేణుగోపాల్, కవురు శ్రీనివాస్, డిసిసిబి చైర్మన్ ఆకుల వీర్రాజు, రుడా చైర్‌పర్సన్ షర్మిలా రెడ్డి, ప్రభుత్వ విప్ ముదునూరి ప్రసాదరాజు, ఎంపీ మర్గాని భరత్ రామ్, ఎంఎల్‌ఎలు జక్కంపూడి రాజా, తలారి వెంకట్రావు, సత్తి సూర్యనారాయణ రెడ్డి పాల్గొన్నారు.



వధూవరులను అభినందిస్తున్న సిఎం జగన్


'ఆశ్రమ్'లో మహిళలకు ఉచిత వైద్య సేవలు

ప్రజాశక్తి-నల్లజర్ల

ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా ఈ నెల 31 వరకూ ఏలూరు ఆశ్రం ఆసుపత్రి ఆధ్వర్యంలో మహిళల కోసం ప్రత్యేక ఉచిత వైద్య సేవలు అందించాలని నిర్ణయించినట్లు ఆసుపత్రి సీనియర్ మేనేజర్ ఉల్లి రమేష్‌బాబు తెలిపారు. జిల్లా పర్యటనలో భాగంగా బుధవారం నల్లజర్ల వచ్చిన ఆయన విలేకరులతో మాట్లాడారు. ఈ నెల ఒకటో తేదీ నుంచి నెలాఖరు వరకూ ఏలూరు లోని తమ ఆసుపత్రిలో మహిళలకు సంబంధించి అవసరమైన వైద్య ఆరోగ్య పరీక్షలు ఉచితంగా నిర్వహించేందుకు తమ యాజమాన్యం నిర్ణయించిందన్నారు. ఆర్‌బిఎస్, సీరంక్రియేటైన్, హెచ్‌బి, టిసి, డిసి, ఇస్ఆర్, అల్ట్రా సౌండ్ స్కానింగ్, పాప్ స్మియర్ తదితర రక్త పరీక్షలతో అవసరమైన సాధారణ పరీక్షలు ఈ నెల రోజులూ ఉచితంగా నిర్వహించనున్నామన్నారు. తమ ఆసుపత్రిలో గైనిక్ విభాగంలో అపార అనుభవం కలిగిన వైద్య బందం అధునాతన పరికరాలతో పేద, మధ్య తరగతి మహిళలకు తక్కువ ఖర్చుతో నాణ్యమైన వైద్యాన్ని అందిస్తున్నామని చెప్పారు. గర్భిణులకు మూడో నెల నుంచి తొమ్మిదో నెల వరకూ వైద్యుల సలహాలు సూచనలతో పాటు వారికి ఉచితంగా ఐరన్, కాల్షియం, ఫోలిక్ యాసిడ్ వంటి మందులు, రాగి పౌడర్ వంటి పోషకాహర కిట్లు సైతం అందజేస్తున్నామన్నారు. ఆరోగ్యశ్రీ కార్డు లేకపోయినా తమ ఆశ్రం ఆసుపత్రిలో గర్భిణులకు అన్ని వేళలా ఉచితంగానే కాన్పులు నిర్వహిస్తున్నామన్నారు.



సిబ్బందితో మాట్లాడుతున్న రమేష్ బాబు



పిహెచ్‌సిలో తనిఖీ చేస్తున్న డిఎం హెచ్‌ఒ

పిహెచ్‌లో డిఎంహెచ్‌ఒ ఆకస్మిక తనిఖీలు

ప్రజాశక్తి-చాగల్లు

చాగల్లు కలవలపల్లి బ్రాహ్మణగూడెంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె.వెంకటేశ్వరావు పిహెచ్‌సిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో 60 ఏళ్ల పైబడిన వారికి ఉచితంగా కళ్ళజోళ్ల అందిస్తున్నామని, కంటి ఆపరేషన్లు నిర్వహిస్తున్నామని తెలిపారు. గ్రామాల్లో జరుగుతున్న అవ్వా తాత కంటి వెలుగు కార్యక్రమాన్ని పరిశీలించారు. వారి దృష్టి లోపాలను సరి చేసుకోవడానికి ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగమని చెప్పారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ ఎం.సౌజన్య, ఆప్తాల్మిక్ ఆఫీసర్ పెంటపాటి గురుస్వామి, ఆరోగ్య విస్తరణాధికారి అడపా కాటమరాజు, పిహెచ్‌ఎన్ పద్మావతి, ఆరోగ్య పర్యవేక్షకులు పి.విజయ కుమారి పాల్గొన్నారు. అనంతరం చాగల్లు పిహెచ్‌సిని సందర్శించి రికార్డులను పరిశీలించి సంతప్తి వ్యక్తపరిచారు.

ఉపాధ్యాయ నేతల నిర్బంధం దారుణం

ప్రజాశక్తి-తాళ్లపూడి

ముఖ్యమంత్రి జగన్ ఏ ప్రాంతానికి వెళ్లిన ముందుగా అక్కడ ఉపాధ్యాయ నాయకులను గహనిర్బంధం చేయడం దారుణమనిఎపిటిఎఫ్ జిల్లా శాఖ అధ్యక్షులు దున్నా దుర్గారావు అన్నారు. బుధవారం సిఎం నిడదవోలు వచ్చిన సమయంలో ఎపిటిఎఫ్ జిల్లా శాఖ ప్రధాన కార్యదర్శి పి.సువర్ణ రాజును అక్కడ పోలీసులు గహనిర్బంధం చేయడం తగదన్నారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్యానికి విలువలు లేకుండా పోయాయని, ఉపాధ్యాయులను రౌడీషీటర్లు, గుండాలు, సంఘవిద్రోహశక్తులుగా చూడడం తగదన్నారు. నిర్బంధం వల్ల ప్రభుత్వం సాధించేది ఏమీ లేకపోగా ఉపాధ్యాయుల్లో ఇంకా వ్యతిరేక భావం కలుగుతుందని అన్నారు. ప్రభుత్వం ఈ చర్యలు మానాలని చెప్పారు.

సంఘమిత్రలో హ్యాండ్ రైటింగ్ వర్క్‌షాప్

ప్రజాశక్తి-నల్లజర్ల

మండలంలోని దూబచర్లలో సంఘమిత్ర విద్యాలయలో బుధవారం ఇండియన్ హ్యాండ్ రైటింగ్ అకాడమీ డైరెక్టర్ సిహెచ్.పవన్ కుమార్ ఆధ్వర్యంలో హ్యాండ్ రైటింగ్ వర్క్ షాప్ నిర్వహించారు. ఈ వర్క్ షాప్ నెలరోజుల పాటు ప్రతిరోజు జరుగుతుందని, నెలరోజులు అనంతరం బెస్ట్ హ్యాండ్ రైటింగ్ రాసేవారికి సర్టిఫికెట్‌తో పాటు మెమెంటోస్ ఇస్తామని తెలిపారు. ఈ సందర్భంగా స్కూల్ డైరెక్టర్ అంబటి శ్రీనివాసరావు మాట్లాడుతూ స్టూడెంట్ కెరీర్‌లో మంచి చేతి రాత చాలా ముఖ్యమన్నారు. దస్తూరి బాగా ఉన్నవారు అధిక మార్కులు సాధిస్తారని అన్నారు. అందంగా రాయడం వల్ల విషయం త్వరగా అర్థం అవ్వడమే కాకుండా మంచి ఇంప్రెషన్ కలుగుతుందన్నారు.

180 మందికి కంటి వైద్య పరీక్షలు

ప్రజాశక్తి - ఉంద్రాజవరం

మానవత శాఖ ఆర్థిక సహకారంతో వేమగిరి పరమహంస యోగానంద నేత్ర ట్రస్ట్ ఆధ్వర్యంలో బుధవారం పాలంగిలో ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో 180 మందికి కంటి పరీక్షలు నిర్వహించి, 102 మందికి కళ్ళజోళ్లు అవసరం కాగా ఉచితంగా పంపిణీ చేసినట్టు మానవత ఉంద్రాజవరం శాఖ అధ్యక్షులు ఎన్‌వికె.పాపారావు తెలిపారు. 8 మందికి కంటి ఆపరేషన్ అవసరమైనట్లు, నేత్ర సంస్థ సిబ్బందితో ఉచితంగా ఆపరేషన్ నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. అవసరమైన వారికి మందులు అందజేశారు. పాలంగి, కె.సావరం, తణుకు, పి.వేమవరం తదితర ప్రాంతాల నుంచి పరీక్షల నిమిత్తం శిబిరానికి చేరుకున్నారు. ఈ కార్యక్రమంలో మానవత సభ్యులు వి.బోస్, అన్నే వెంకటేశ్వరరావు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



వైద్య పరీక్షలు చేస్తున్న సిబ్బంది

పొగాకు సాగులో ప్రకృతి సేద్యం చేయాలి


ప్రజాశక్తి-గోపాలపురం

పొగాకు సాగులో క్రిమి సంహారక రసాయనక ఎరువులు కాకుండా ప్రకృతి వ్యవసాయ పద్ధతుల ద్వారా పండించాలని రాజమహేంద్రవరం ఆర్‌ఎం జిఎల్‌కె.ప్రసాద్, ఐటిసి మేనేజర్ యశ్వంత్ రైతులకు సూచించారు. బుధవారం మండలంలోని చెరుకుమిల్లిలో దేవరపల్లి పొగాకు బోర్డు రైతులకు పొగాకు పంట సాగుపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పొగాకు పంట సాగులో క్రిమి సంహారక రసాయనక ఎరువులు తగ్గించాలన్నారు. ప్రకృతి పరమైన ఆర్గానిక్ ఎరువులు, సాధారణ వ్యవసాయ పద్ధతుల ద్వారా వ్యవసాయం సాగు చేయాలని అన్నారు. పక్వానికి వచ్చిన ఆకు మాత్రమే ఆకు రెలుపు చేయాలని సూచించారు. పొగాకు రేంజింగ్ సమయంలో తగిన జాగ్రత్తలు పాటించాలని అన్నారు. పొగాకు గ్రేడింగ్ సమయంలో అన్ని పదార్థాలు కలవకుండా చూడాలని నాణ్యమైన పొగాకు అంతర్జాతీయ మార్కెట్లో మంచి గిరాకీ ఉందని తెలిపారు. బోర్డు అధికారులు సూచనల మేరకు మాత్రమే మందులు ఉపయోగించి అధిక దిగుబడి సాధించాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌జిఒ శివకుమార్ రైతుల తదితరులు పాల్గొన్నారు. అనంతరం పొగాకు పంటలను వారు పరిశీలించి రైతులకు పలు సూచనలు తెలిపారు.



సదస్సులో మాట్లాడుతున్న అధికారులు

కార్టూ'నిజం'





మెడికల్ కిట్లు అందిస్తున్న ప్రతినిదులు

పాఠశాలకు మెడికల్ కిట్ల అందజేత

ప్రజాశక్తి-కడియం

బుర్రిలంకకు చెందిన మిత్ర ఫౌండేషన్ నిర్వాహకులు ఏలూరి శ్రీరామచంద్రం బుధవారం 30 పాఠశాలకు ప్రథమ చికిత్సా కిట్లను బహూకరించారు. తన మాతృమూర్తి లక్ష్మి జ్ఞాపకార్థం పాఠశాలల్లో విద్యార్థులకు అత్యవసర వేళల్లో ప్రథమ చికిత్స నిమిత్తం ఈ కిట్లను అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. కడియం, కడియపులంక, కడియపు సావరం, కేశవరం, జేగురుపాడు, తదితర గ్రామాల్లో రూ.25 వేల విలువైన కిట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం కె.లక్ష్మణ్ కుమార్, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయుడు చిలుకూరు శ్రీనివాసరావు పాల్గొన్నారు.

బాలుని వైద్యం కోసం ప్రెస్‌క్లబ్ సాయం

ప్రజాశక్తి-తాళ్లపూడి

ఆర్థిక సాయం కోసం ఎదురుచూస్తున్న వ్యక్తులను కుటుంబాలను ఆదుకోవడానికి ప్రతి ఒక్కరు ముందడుగు వేయాలని తాళ్లపూడి మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ జొన్నకూటి ప్రమోద్ కుమార్ అన్నారు. చేతి వేలు తెగడంతో వైద్యం కోసం ఎదురుచూస్తున్న మండలంలోని తిరుగుడుమెట్టకు చెందిన బాలుడు సూరిశెట్టి ప్రభాన్వేష్‌కు వైద్య ఖర్చుల నిమిత్తం తాళ్లపూడి ప్రెస్ క్లబ్ బుధవారం రూ.పది వేల ఆర్థిక సాయం అందజేసింది. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ కన్వీనర్ అప్పన రాజా, గౌరవాధ్యక్షులు పరస రాధాకష్ణ, సభ్యులు గోపాలకష్ణ ఉన్నారు.

సిఎం జగన్‌కు కృతజ్ఞతలు

ప్రజాశక్తి-నిడదవోలు

అరుదైన స్పైనల్ మస్క్యులర్ వ్యాధితో బాధ పడుతున్న నిడదవోలు శెట్టిపేటకు చెందిన బాలిక దయానా తల్లిదండ్రులు సిఎం వైఎస్.జగన్‌ను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. గతంలో సిఎం వైఎస్.జగన్ రాజమహేంద్రవరం వచ్చిన సందర్భంగా తగిన సాయం అందించాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి ఆదేశాలతో తక్షణం స్పందించి మెరుగైన వైద్య చికిత్స అందించేందుకు రూ.లక్ష సాయంతో పాటు నెలకూ రూ. 10 వేల పెన్షన్, వారి కుటుంబంలో అవుట్ సోర్సింగ్ కింద డేటా ఎంట్రీ ఆపరేటర్ ఉద్యోగం ఇచ్చారు. ఢిల్లీలోని ఎయిమ్స్‌లో తగిన వైద్య సేవలు అందించేలా చొరవ తీసుకున్నట్టు కలెక్టర్ మాధవీలత పేర్కొన్నారు. బుధవారం నిడదవోలు వచ్చిన ముఖ్యమంత్రి జగన్‌ను దయానా తల్లి సూర్యకుమారి కలిసి ధన్యవాదాలు తెలిపారు. న్యూఢిల్లీకి వెళ్లి రావడం కోసం విమాన ప్రయాణ ఖర్చులు, వసతి తదితర ఖర్చుల తగిన ఆర్థిక సహాయం చేయాలని సిఎం ఆదేశాలు ఇచ్చారని కలెక్టర్ మాధవీలత తెలిపారు.

శివాలయానికి వెండి అందజేత

ప్రజాశక్తి-కడియం

మాధవరాయుడుపాలెం అన్నపూర్ణ సమేత కాశీ విశ్వేశ్వర స్వామి అలంకరణ కోసం నాగాభరణానికి అవసరమైన రూ.5 లక్షల వెండిని దాతలు బహూకరించారు. గ్రామ సర్పంచ్ అన్నందేవుల సంటి ఆధ్వర్యంలో అన్నందేవుల మునియ్య కుమార్తె ఏపూరి సరోజిని, వెంకట్రావు దంపతులు ఏడు కేజీల వెండిని బుధవారం శివాలయం కమిటీకి అప్పగించారు. ఈ కార్యక్రమంలో శివాలయ అభివద్ధి కమిటీ చైర్మన్ అన్నందేవుల వీరభద్రరావు (చిన్నారి), సభ్యులు గాజుల సత్తిబాబు, కేశవ, మేన్ని సూరిబాబు, ఉండమట్ల దుర్గారావు, సింగన రాంబాబు, ఉండమట్ల శ్రీరాములు, నాగన్న తాత గారి వెంకన్న, అన్నందేవుల శ్రీను, అన్నందేవుల నాగేశ్వరరావు తదితరులు ఉన్నారు.

ఘనంగా ఆలయం వార్షికోత్సవం

ప్రజాశక్తి-కడియం

కడియం పడాల వారి వీధిలో పున్ణనిర్మించిన సీతారామచంద్ర స్వామి ఆలయం పంచమ వార్షికోత్సవాలు నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తయ్యాయని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ నెల 3న పూజల్లో ఆలయ నిర్మాణానికి విరాళం అందజేసిన చిక్కాల ఉమామహేశ్వరరావు, రాధా మాధవి దంపతులుచే తిరుమల తిరుపతి దేవస్థానం ఆగమ పండితులు వేదాంతం జగన్నాథాచార్యుల బందం ఆధ్వర్యంలో వేద పండితులు ప్రత్యేక పూజలు నిర్వహిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో పడాల గోవిందు, చిక్కాల ఏడుకొండలు, లక్కింశెట్టి శ్రీనివాస్, ఉప్పులూరి నాగభూషణం, నరమామిడి వీరాస్వామి, పల్ల మల్లికార్జునరావు పాల్గొన్నారు.

ఉండ్రాజవరం విఆర్‌ఒకు మాతృవియోగం

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

ఉండ్రాజవరం విఆర్‌ఒ పాపారావు మాతమూర్తి వెలిచేటి శేషారత్నం (85) మంగళవారం అర్ధరాత్రి కన్ను మూశారు. ఆమెకు ఇద్దరు కుమారులు, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. టిడిపి మండల అధ్యక్షులు సింహాద్రి రామకష్ణ, నిడదవోలు ఎఎంసి వైస్ చైర్మన్ వెలిచేటి జానకిరామయ్య, మానవత శాఖ సభ్యులు వెలిచేటి బోసు పాపారావును పరామర్శించారు.

సైన్స్ ఫెయిర్‌లో విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-తాళ్లపూడి, గోపాలపురం

విజయవాడ లయోలా కాలేజీలో రాష్ట్రస్థాయి సైన్సు ఫెయిర్‌లో మండలంలోని అన్నదేవరపేట అల్లూరి స్వర్ణ జెడ్‌పి పాఠశాల విద్యార్థి వి.చరణ సాయి ప్రథమ బహుమతి సాధించినట్టు హెచ్‌ఎం అర్జున్‌రావు తెలిపారు. సత్య సాయి గురుకుల పాఠశాలలో జరిగిన జిల్లా స్థాయి ప్రదర్శనలో మాథ్స్ మోడల్ ప్రాజెక్ట్ చేసి ప్రథమ స్థానం సాధించి రాష్ట్రస్థాయికి ఎంపికయ్యాడని, అక్కడ కూడా మొదటి స్థానం సాధించాడని ఆయన తెలిపారు. ఈ బాలునికి గైడ్‌గా లక్ష్మీ దీప హాజరయ్యారు. గోపాలపురం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల విద్యార్థినికి తతీయ స్థానం వచ్చినట్లు కళాశాల ప్రిన్సిపల్ టి.ఉమాదేవి తెలిపారు. రాష్ట్ర స్థాయిలో విద్య వైజ్ఞానిక ప్రదర్శనలో పదో తరగతి విద్యార్థిని కొడవటి వినూత్న తతీయ స్థానం సాధించినట్టు తెలిపారు.



ప్రథమ స్థానం పొందిన విద్యార్థి



మాట్లాడుతున్న చందన

సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలి

ప్రజాశక్తి-కడియం

ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలు, నాడు-నేడు ద్వారా చేపట్టిన పాఠశాలలు, ఆసుపత్రుల అభివద్ధి తదితర అంశాలను నేరుగా ప్రజలకు వివరించి మరోమారు జగన్‌ను ముఖ్యమంత్రిని చేసేందుకు అందరూ కృషి చేయాలని రూరల్ వైసిపి కో ఆర్డినేటర్ చందన నాగేశ్వర్ కోరారు. మండలంలోని కడియపులంక , కడియం గ్రామాల్లో గహసారథులు, సచివాలయ కన్వీనర్లతో బుధవారం చందన సమావేశం నిర్వహించి మాట్లాడుతూ ఈ పథకాలన్నీ కొనసాగాలంటే మళ్లీ జగనే సిఎం అవ్వాల్సిన అవసరాన్ని ప్రజలకు వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వైసిపి కార్యదర్శి గిరజాలబాబు, జెసిఎస్ కన్వీనర్ తాడాల చక్రవర్తి, వ్యవసాయ మండలి చైర్మన్ ఈలి గోపాలం, సొసైటీ చైర్మన్ తిరుమలశెట్టి శ్రీనివాస్ పాల్గొన్నారు.



సిఎంను కలిసిన రావిపాటి

ముఖ్యమంత్రి జగన్‌ను కలిసిన రావిపాటి

ప్రజాశక్తి-కడియం

ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహన్ రెడ్డిని వైసిపి రాష్ట్ర కార్యదర్శి రావిపాటి రామచంద్రరావు మర్యాద పూర్వకంగా కలిశారు. బుధవారం నిడదవోలు వచ్చిన ముఖ్యమంత్రిని హెలిప్యాడ్ వద్ద కలిసిన రావిపాటి రాజమహేంద్రవరం రూరల్ నియోజకవర్గంలో పలు విషయాలను సిఎంకు తెలిపారు. సానుకూలంగా ఆలకించిన సిఎం రావిపాటిని అభినందించారు.

నిరుపయోగంగా బస్ షెల్టర్లు

ప్రజాశక్తి-చాగల్లు

చాగల్లు గ్రామంలో దాతలు ప్రయాణికుల సౌకర్యం బస్టాండ్ నిర్మాణం చేపట్టారు. చాగల్లు మెయిన్ సెంటర్లో 1977లో దాత ఆర్థిక సహకారంతో బస్టాండ్ నిర్మాణం చేపట్టారు. చాగల్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద 1999లో దాత సహకారంతో నిర్మాణం చేపట్టారు. చాగల్లు షుగర్ వద్ద రైతుకులు కార్మికులకు కొరకు షుగరుఫ్యాక్టరీ వారి సహకారంతో బస్టాండ్ నిర్మాణం చేపట్టారు. గత 15 సంవత్సరాల నుండి ఆర్‌టిసి సిబ్బంది సహకారం లేక బస్టాండ్లు నిరుపయోగంగా తయారయ్యాయి. గ్రామపంచాయతీ వారు, రాజకీయ నాయకులు పట్టించుకోవట్లేదని ప్రయాణికులు తెలిపారు. బస్టాండ్ వద్ద బస్సులు ఆగకపోవడంతో మూడు రెట్లు కిరాయిలతో ఆటోలపై వెళ్లాల్సి వస్తోందని ప్రయాణికులు ఆవేదన వ్యక్తపరుస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు, రాజకీయ నాయకులు స్పందించి బస్టాండ్‌ల వద్ద బస్సులు ఆగేలా చర్యలు చేపట్టాలని, బస్టాండ్ వద్ద మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని పలువురు కోరుతున్నారు. దూర ప్రాంతానికి బస్సులు వెళ్లడానికి చాలా సేపు ఎదురు చూడాల్సి వస్తోందని, దీనివల్ల మౌలిక సదుపాయాలు లేక చాలా ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు.



నిరుపయోగంగా ఉన్న బస్ షెల్టర్లు



నేరాలు ఘోరాలు

మైనర్‌తో పెళ్లి...

వాట్సాప్‌లో తొలి రాత్రి ఫొటోలు పెట్టిన భర్త
రిమాండ్‌లో నిందితుడు

ప్రజాశక్తి - కాట్రేనికోన

మండలంలోని మత్స్యకార గ్రామమైన బలుసుతిప్పలో మైనర్‌ను వివాహం చేసుకోవడమే కాకుండా, ఆమెతో గడిపిన తొలిరాత్రి ఫోటో చిత్రాలను వాట్సాప్ ద్వారా ప్రచారం చేసిన భర్తను పోలీసులు అరెస్టుచేశారు. కాట్రేనికోన ఎస్ఐ బి.శ్రీనివాస్ తెలిపిన వివరాల మేరకు బలుసుతిప్పకు చెందిన మైనర్‌ను ఈ ఏడాది మల్లాడి వీరబాబు అనే యువకుడు ఫిబ్రవరి 8న వివాహం చేసుకున్నాడు. మొదటి రాత్రి ఆమెతో ఏకాంతంగా గడిపిన ఫొటోలను మొబైల్‌లో బంధించాడు. వాటిని వాట్సాప్ ద్వారా స్నేహితులకు పంపాడు. దీనిపై ఫిబ్రవరి 20న బాధితురాలి తల్లి కాట్రేనికోన పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. ఈ మేరకు ముమ్మిడివరం సిఐ ఎం.జానకిరామ్ విచారణ చేపట్టారు. ఫిబ్రవరి 28న నిందితుడు మల్లాడి వీరబాబు అరెస్ట్ చేసి బుధవారం ముమ్మిడివరం కోర్టులో హాజరు పరిచారు. వీరబాబుకు మేజిస్ట్రేట్ 14 రోజులు రిమాండ్ విధించినట్లు ఎస్ఐ తెలిపారు. పోలీసులు ఇరువురి తల్లిదండ్రులు, వివాహం చేసిన ఫొటోగ్రాఫర్, గ్రామ పెద్దల వివరాలు సేకరిస్తున్నారు. మైనర్‌కు వివాహం చేసిన ఘటనలో ఉన్న వారందరిపై కేసు నమోదు చేసేందుకు పోలీసులు రంగం సిద్ధం చేస్తున్నారు.

గంజాయి అమ్ముతున్న ముగ్గురు అరెస్టు

ప్రజాశక్తి - కాట్రేనికోన

మండల పరిధిలోని చెయ్యేరు పంచాయతీ పరిధిలో గంజాయి అమ్ముతుండంతో పాటు తాగుతున్న ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేసినట్లు కాట్రేనికోన ఎస్ఐ బి.శ్రీనివాస్ తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం చెయ్యేరులో మంగళవారం యువకులు గంజాయిని అమ్ముతున్న సమయంలో దాడి చేసి పట్టుకున్నామని ఎస్ఐ తెలిపారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. నిందితులను కోర్టులో హాజరు పరచగా మేజిస్ట్రేట్ రిమాండ్ విధించినట్లు ఎస్సై తెలిపారు.

క్రైం బ్రాంచ్ పోలీసుల పేర టోకరా

ప్రజాశక్తి - పిఠాపురం

క్రైం బ్రాంచ్ పోలీసుల పేర రూ.50వేలకు టోకరా వేశారు. దీంతో బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశారు. సిఐ వైఆర్‌కె శ్రీనివాస్ తెలిపిన వివరాల మేరకు ... కె.వెంకటరమణ ఓ ప్రైవేట్ కంపెనీలో కలెక్షన్ ఏజెంట్‌గా పని చేస్తున్నాడు. ఫిబ్రవరి 14న చర్చ్ సెంటర్లో కాకినాడ వెళ్లేందుకు బస్సు కోసం ఎదురుచూస్తుండగా ముగ్గురు వ్యక్తులు వచ్చి క్రైం బ్రాంచ్ పోలీసులమని చెప్పారు. అతని వద్ద నుంచి రూ.15వేలు తీసుకెళ్లారు. అదేనెల 24న స్థానిక గవర్నమెంట్ హాస్పిటల్ దగ్గర బస్సు కోసం ఎదురు చూస్తుండగా ఇద్దరు వ్యక్తులు బైకుపై వచ్చి క్రైం బ్రాంచ్ పోలీసులమని, ఎస్ఐ రమ్మంటున్నారని చెప్పి బైకు ఎక్కించుకున్నారు. విజ్ఞాన బ్రిడ్జి వద్దకు తీసుకువెళ్లారు. ఎస్ఐ లేరని చెప్పి రూ.35వేలు ఉన్న క్యాష్ బ్యాగ్ను తీసుకొని మోటార్ సైకిల్‌పై వెళ్లిపోయారు. అనుమానం వచ్చిన బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ తెలిపారు.

గుర్తు తెలియని వృద్ధురాలి మృతదేహం లభ్యం

ప్రజాశక్తి - యానాం

యానాం పట్టణ పరిధిలో స్థానిక న్యూ బస్టాండ్ వద్ద గుర్తుతెలియని వృద్ధురాలి మృతదేహం బుధవారం లభ్యమైంది. పోలీసులు మృతదేహాన్ని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీకి తరలించారు. మృతి చెందిన వృద్ధురాలు సుమారు 55 నుండి 60 సంవత్సరాల మధ్య వయసు, చామన చాయ రంగు, ఐదున్నర అడుగులు ఎత్తు ఉంటుందని ఆమెను గుర్తుపట్టిన వారు యానాం పోలీస్ స్టేషన్ ను సంప్రదించాలని ఎస్ఐ శేరు నూకరాజు కోరారు.

ఐసిడిఎస్‌లో బదిలీలు

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

కాకినాడ జిల్లాలో పునర్వ్యవస్థీకరణలో భాగంగా కొత్తగా మూడు ఐసిడిఎస్ ప్రాజెక్టులు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పలువురు ఉద్యోగోన్నతులు పొందారు. కరప, కాకినాడ గ్రామీణంలను కాకినాడ రూరల్ ప్రాజెక్టుగా, తుని అర్బన్, రూరల్‌లను తుని ప్రాజెక్టుగా, గండేపల్లి, జగ్గంపేట, కిర్లంపూడి కలిపి జగ్గంపేట ప్రాజెక్టులుగా నూతనంగా ఏర్పాటు చేశారు. తుని రూరల్ సిడిపిఒ రమణ కాకినాడ రూరల్ ప్రాజెక్టు సిడిపిఒగా, జగ్గంపేట సిడిపిఒగా ఎం.పూర్ణిమ, సామర్లకోట రూరల్ సూపర్‌వైజర్ గ్రేడ్-1గా పనిచేసిన వై.లక్ష్మిని కాకినాడ పీడీ కార్యాలయంలో నోడల్ అధికారిగా నియమించారు. సామర్లకోట రూరల్ సూపర్‌వైజర్ ఎ.జ్యోతిని పెద్దాపురం ఎసిడిపిఒగా, సామర్లకోట అర్బన్ సిడిపిఒగా పెద్దాపురం సిడిపిఒగా, తుని అర్బన్ సూపర్‌వైజర్ ఎం.నిహారికను తుని ప్రాజెక్టు ఎసిడిపిఒగా, తుని అర్బన్ సూపర్‌వైజర్ గ్రేడ్-1గా చేస్తున్న ఆర్‌విఎస్.లక్ష్మిని తాడేపల్లిగూడెం ఎసిడిపిఒగా నియమించారు. వీరందరూ బుధవారం బాధ్యతలు చేపట్టినట్లు పీడీ కొండా ప్రవీణ తెలిపారు.

అంగన్‌వాడీ కేంద్రంలో తనిఖీలు

ప్రజాశక్తి - పెద్దాపురం

వడ్లమూరు గ్రామ శివారులోని అంగన్‌వాడీ కేంద్రాన్ని ఎంపిడిఒ కరక హిమమహేశ్వరి బుధవారం తనిఖీ చేశారు. రికార్డులు పరిశీలించారు. గర్భిణులు, బాలింతలకు పెట్టే పోషకాహారాన్ని, పిల్లలకు అందించే ఆహారాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఆయన వెంట వైసిపి నాయకులు కంటే వీరరాఘవరావు తదితరులున్నారు.



రికార్డులు పరిశీలిస్తున్న ఎంపిడిఒ

ప్రీతి మృతికి కారకులను కఠినంగా శిక్షించాలి

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

వరంగల్ ఎంజిఎం ఆసుపత్రిలో పీజీ వైద్య విద్యార్థిని డాక్టర్ ధరావత్ ప్రీతినాయక్ మరణానికి కారణమైన నిందితుడు సైఫ్‌ని కఠినంగా శిక్షించాలని, సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించి ఆమె కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ, ఐద్వా, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో స్థానిక కోటిపల్లి బస్టాండ్ వద్ద బుధవారం కొవ్వొత్తులతో నిరసన, మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐద్వా జిల్లా కార్యదర్శి తులసి, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రాజా, యుటిఎఫ్ నాయకులు అనిత మాట్లాడారు. తన తోటి విద్యార్థి, సీనియర్ ర్యాగింగ్, వేధింపులను తాళలేక గిరిజన యువతి ప్రీతి ఆత్మహత్యకు పాల్పడటం బాధాకరమన్నారు. ర్యాగింగ్‌పై ప్రిన్సిపల్, హెచ్‌ఒడికి ఫిర్యాదు చేసినా ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం దారుణమన్నారు. వారి నిర్లక్ష్యమే ప్రీతి మృతికి కారణమైందన్నారు. ఆమె మృతికి సైఫ్ మాత్రమే కారణం కాదని, కాలేజీ యాజమాన్యం కూడా కారణమన్నారు. ఆడపిల్లలుగా అనేక అవాంతరాలను, వివక్షతలను దాటుకొని ఉన్నతస్థాయికి ఎదగడానికి కృషి చేస్తుంటే ఇలాంటి ఘటనలు వారిని మరింత వెనక్కి నెట్టేలా చేస్తున్నాయనిఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వాలు స్పందించి ఇలాంటి ఘటనలు జరగకుండా చూడాలని, ర్యాగింగ్ భూతాన్ని సమూలంగా నిర్మూలించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రాంబాబు, నిశ్చల్, ఐద్వా జిల్లా ఉపాధ్యక్షులు సావిత్రి, సుధ, సిఐటియు నాయకులు పూర్ణిమరాజ్, కెవిపిఎస్ నాయకులు రూపస్, గవర్నమెంట్ గర్ల్స్ హై స్కూల్ విద్యార్థినిలు పాల్గొన్నారు



కొవ్వొత్తులతో నిరసన తెలుపుతున్న ఐద్వా, ఎస్ఎఫ్ఐ, ప్రజాసంఘాల నాయకులు

ఘనంగా ఆదిరెడ్డి దంపతుల షష్టి పూర్తి

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

మాజీ ఎంఎల్‌సి, టిడిపి సీనియర్ నాయకులు ఆదిరెడ్డి అప్పారావు, నగర తొలి మహిళా మేయర్ ఆదిరెడ్డి వీరరాఘవమ్మల షష్టి పూర్తి బుధవారం ఘనంగా జరిగింది. ఆదిరెడ్డి అప్పారావు, వీర రాఘవమ్మలకు 60 ఏళ్లు నిండిన సందర్భంగా తిలక్ రోడ్డులోని వారి నివాసంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఆదిరెడ్డి వాసు, సిటీ ఎంఎల్ఎ ఆదిరెడ్డి భవాని, వారి కుమారుడు ఆదిరెడ్డి జయేష్‌నాయుడు పాల్గొన్నారు.



షష్టి పూర్తిలో పూజలు నిర్వహిస్తున్న ఆదిరెడ్డి అప్పారావు, వీరరాఘవమ్మ

వేతన బకాయిలు ఇవ్వాలని వినతి

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

పంచాయితీ కార్మికులకు బకాయి వేతనాలు ఇవ్వాలని, నాగాల పేరుతో జీతంలో కోతలు అపాలని, కార్మికులపై వేధింపులు ఆపాలని కోరుతూ జిల్లా పంచాయతీ అధికారి జగదాంబకి ఎపి గ్రామ పంచాయతీ ఎంప్లాయీస్ అండ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలోలో బుధవారం వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి బి.రాజులోవ మాట్లాడారు. ఐదు నెలలుగా పంచాయతీ పారిశుధ్య కార్మికులకు జీతాలు ఇవ్వకపోవడం దారుణమన్నారు. కార్మికులతో పారిశుధ్యేతర పనులు చేయిస్తున్నారని, ఏదోకారణం చూపి నాగాల పేరుతో జీతంలో కోత పెడుతున్నారని తెలిపారు. బ్యాంకు అకౌంట్ ద్వారా జీతాలు ఇవ్వాలని ప్రభుత్వ ఆదేశాలున్నా గ్రామస్థాయిలో అమలు కావట్లేదన్నారు. దీంతో కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. కొన్ని పంచాయతీల్లో గుమస్తాలు, పంచాయతీ కార్యదర్శులు, సర్పంచులు కార్మికులను తీవ్రంగా వేధిస్తున్నారన్నారు. రంగంపేట మండలం వడిశలేరులో కార్మికులను తీవ్ర వేధింపులకు గురి చేస్తున్నారని, జీతాలు అడిగితే ఉద్యోగం నుంచి తొలగిస్తామని బెదిరిస్తున్నారని తెలిపారు. వెంటనే జిల్లా స్థాయి అధికారులు తగు చర్యలు తీసుకోవాలని కోరారు. డిపిఒ మాట్లాడుతూ సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్మికులు పోతురాజు, నారాయడు, కొండియ్య, సూర్యారావు, సింహాద్రి తదితరులు పాల్గొన్నారు.



వినతిపత్రం అందిస్తున్న సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి రాజులోవ

ఎంఎల్‌సి పోలింగ్‌కు ఏర్పాట్లు పూర్తి

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

పూర్వపు పశ్చిమ గోదావరి జిల్లా పరిధిలోని రెండు స్థానిక సంస్థల శాసన మండలి సభ్యుల ఎన్నికల ప్రక్రియకు సంబంధించిన కొవ్వూరు డివిజన్ పరిధిలో పోలింగ్ నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి చేశామని కలెక్టర్ డాక్టర్ కె.మాధవీలత తెలిపారు. బుధవారం సాయంత్రం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఎమ్‌కె.మీనా వెలగపూడి నుంచి జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాధవీలత మాట్లాడుతూ, కొవ్వూరు డివిజన్ పరిధిలో 242 మంది ఓటు హక్కును వినియోగించుకోనున్నారన్నారు. 107 మంది పురుషులు, 135 మంది మహిళలు, ముగ్గురు ఎంఎల్ఎలు ఉన్నారన్నారు. ఓటింగ్‌కు తగిన ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. కొవ్వూరు ఎంపిడిఒ కార్యాలయం సమావేశ మందిరంలో తగిన ఏర్పాట్లు చేస్తున్నట్లు మాధవీలత వివరించారు. స్థానిక సంస్థలకు చెందిన కొవ్వూరు మునిసిపాలిటీలో 23 మంది, నిడదవోలు పురపాలక సంఘం పరిధిలో 28 మంది, జడ్‌పిటిసి 9 మంది, ఎంపిటిసి సభ్యులు 179 మంది ఉన్నారన్నారు. ఈ సమావేశంలో డిఆర్ఒ జి.నరసింహులు, ఎలక్షన్ సెక్షన్ సూపరింటెండెంట్ రాజ్యలక్ష్మి పాల్గొన్నారు.



రౌతులపూడిలో వాహన తనిఖీలు

రౌతులపూడి : రౌతులపూడిలో ప్రత్తిపాడు సిఐ కిషోర్‌బాబు అన్నవరం ఎస్ఐ శోభన్ కుమార్ ఆధ్వర్యంలో బుధవారం వాహన తనిఖీలు చేపట్టారు. వాహనాలకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. నిబంధనలు ఉల్లంఘించినా, పరిమితికి మించి ప్రయాణికులను తరలించరాదన్నారు.

ఆన్‌లైన్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలి

పెద్దాపురం : ఆన్‌లైన్‌లో వస్తువులు కొనుగోలు చేసినప్పుడు కొనుగోలుదారులు మోసాలకు గురికాకుండా అప్రమత్తంగా ఉండాలని వినియోగదారుల సంఘం అధ్యక్షులు భళ్లమూడి సూర్యనారాయణమూర్తి అన్నారు. బుధవారం స్థానిక క్రిస్టియన్ పేటలోని 12,13 వార్డుల సచివాలయంలో వినియోగదారుల చట్టంపై నిర్వహించిన అవగాహన సదస్సుకు ఆయన అధ్యక్షత వహించారు. ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్ వస్తువులు కొనుగోలు చేసేటప్పుడు ఎస్ఎ మార్క్, బంగారు వస్తువులు కొనుగోలు చేసేటప్పుడు హాల్ మార్క్ చూసి కొనుగోలు చేయాలన్నారు. మోసానికి గురైనట్లు తెలిసిన వెంటనే జిల్లా వినియోగదారుల కమిషన్‌లో ఫిర్యాదు చేయాలన్నారు. సదస్సులో సచివాలయం సెక్రటరీ ఎల్.సౌజన్య, సిబ్బంది వి.సత్తిబాబు, రత్నకుమారి, ఎం.వర లక్ష్మి, వినియోగదారుల సంఘం కార్యదర్శి ఎం.భాస్కర్‌రావు, సభ్యులు కెవివి.లక్ష్మి, వాలంటీర్లు పాల్గొన్నారు.



కలువపువ్వు సెంటర్‌లో నిలిచిపోయిన ట్రాఫిక్

మండపేటలో ట్రాఫిక్ ఇక్కట్లు

మండపేట : నిత్యం రద్దీగా ఉండే పట్టణంలోని కలువపువ్వు సెంటర్లో తరచూ ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం కలుగుతుండడంతో పాదచారులు, ప్రయాణికులు తీబ్బందులు పడుతున్నారు. సుమారు 40 గ్రామాలకు కేంద్రంగా ఉన్న మండపేట పట్టణంలో ట్రాఫిక్ సమస్య నానాటికీ జఠిలమవుతుంది. బైపాస్ రోడ్డు నుంచి వెళ్లాల్సిన భారీ వాహనాలు పట్టణం మీదుగా వెళ్లడం, కపిలేశ్వరపురం రోడ్డు, రాజరత్న సెంటర్లలలో వ్యాపారులు రోడ్డు మార్జిన్ వరకు విస్తరించడంతో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం కలుగుతోంది. ఆటోల నిలుపుదలతో రోడ్డు ఇరుకుగా మారి ప్రయాణికులు అవస్థలు పడుతున్నారు. స్థానిక మున్సిపల్ రోడ్డులో ఒకవైపు భవన నిర్మాణ పనులకు ఉపయోగించే ఇసుక రోడ్డు మీద వేయడంతో పాటు మరొకవైపు లారీల్లో ఇనుము తదితర సామగ్రి లోడింగ్, అన్‌లోడింగ్ చేస్తున్న నేపథ్యంలో ప్రయాణికులు, స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇసుక కారణంగా జారిపడుతున్నామని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు తక్షణ చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.



ప్రాజెక్టులను పరిశీలిస్తున్న ఎంపీ భరత్ తదితరులు

డిస్నీ స్కూల్ ఆధ్వర్యంలో సైన్స్ ఎక్స్‌పో

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

నేషనల్ సైన్స్ డేను పురస్కరించుకొని జెఎన్ రోడ్‌లో గల డిస్నీ స్కూల్స్ వారు సైన్స్ ఎక్స్‌పో కార్యక్రమాన్ని బుధవారం స్వరూప్ నగర్‌లోని ఈట్ అండ్ ప్లే గ్రౌండ్‌లో నిర్వహించారు. స్కూల్ పిల్లలు తయారు చేసిన వివిధ ప్రాజెక్టులను ఈ ఎక్స్‌పోలో ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీ మార్గాని భరత్‌రామ్, రుడా ఛైర్మన్ షర్మిలరెడ్డి హాజరయ్యారు. ఎక్స్‌పోను తిలకించారు. వారు మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు పిల్లాలో సృజనాత్మకతను మరింత పెంచుతాయన్నారు. డిస్నీ స్కూల్ కరస్పాండెంట్ షేక్ సాహిలా మాట్లాడుతూ స్కూల్ టీచర్లు, పిల్లలు, వారి తల్లితండ్రుల సహకారంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. రానున్న రోజులో సైన్స్ అండ్ టెక్నాలజీపై విభిన్న కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నగర ప్రముఖులు అడపా శ్రీహరి, దాసి వెంకట్రావు, ఎమ్‌డి అమీర్‌పాషా, ఎన్‌వి.శ్రీనివాస్, స్టేట్ హజ్ కమిటీ డైరెక్టర్ ఇబాదుల్లా, ఎమ్‌డి.అక్రమ్, ఎంహెచ్‌ఒ వినూత్న, ఐఐసి స్పెషలిస్ట్‌లు అన్నమయ్య, సైదా తబసుమ్మ్, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

పాఠశాలలో ఆకస్మిక తనిఖీలు

పెరవలి : కాకరపర్రులోని ఎస్‌విఎస్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను బుధవారం చైల్డ్ రైట్స్ కమిషనర్ ఎ.రాజేంద్రప్రసాద్, ఉమెన్ కమిషనర్ బి.వినీత బుధవారం ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. విద్యార్థులకు భోజనం సక్రమంగా అందుతోందా లేదా అడిగి తెలుసుకున్నారు అనంతరం తయారుచేసిన భోజనం తనిఖీ చేసి విద్యార్థులతో కలిసి భోజనం రుచి చూసి సంతప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ హెచ్‌ఎం సిహెచ్‌ఎన్‌వి.రెడ్డి, సుందర్ జేమ్స్, సుబ్బారావు, మూర్తి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గోవింద్ సేవలు వెలకట్టలేనివి


కడియం : కడియం గ్రామానికి చెందిన వనుం గోవింద్ సేవలు వెలకట్టలేనివని రాజమహేంద్రవరం మాజీ ఎంపీ గిరిజాల వెంకటస్వామి నాయుడు అన్నారు. ఇటీవల మతి చెందిన గోవింద్ కుటుంబాన్ని ఆయన పరామర్శించి ఓదార్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గోవింద్ పలు సేవా కార్యక్రమాల్లో పాల్గొని ఎంతోమంది యువతకు మార్గదర్శి అయ్యాడని కొనియాడారు. గ్రామంలో అందరితో ఆప్యాయతతో పలకరించేవాడని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వనుం సూరిబాబు , గంధం వెంకన్న , ఎస్.వీర నాగు , పసల రమణ , తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ బోర్డు పునరుద్ధరణకు పోరాటం

ప్రజాశక్తి - పెద్దాపురం

భవన నిర్మాణ కార్మికు సంక్షేమ బోర్డును పునరుద్ధరించేవరకూ ఎఐటియుసి ఆధ్వర్యంలో రాజీ లేని పోరాటం చేస్తామని బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు తాటిపాక మధు అన్నారు. బుధవారం తాడితోటలోని తాపీ వర్కర్స్ యూనియన్ భవనంలో పిఎస్ నారాయణ అధ్యక్షతన జరిగిన పెద్దాపురం డివిజన్ ఎటియుసి మహాసభలో ఆయన ముఖ్య అతిథిగా ప్రసంగించారు. తొలుత ఎఐటియుసి జెండాను తాటిపాక మధు ఆవిష్కరించారు. అనంతరం ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్ మాట్లాడారు. భవన నిర్మాణ రంగంలో వసూలు చేస్తున్న సెస్ భవన నిర్మాణ కార్మికుల సంక్షేమానికే వినియోగించాలన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం కనీస వేతనాలు, సమాన పనికి సమాన వేతనం, పిఎఫ్, ఇఎస్ఐ సౌకర్యంతో పాటు బీమా అమలు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. డివిజన్ అధ్యక్షులుగా బి.మురళీకృష్ణ, ఉపాధ్యక్షులుగా ఎం.భాస్కరరావు, కె.కిషోర్, జి.బాబూరావు, ప్రధాన కార్యదర్శిగా పి.సత్యనారాయణ తదితరులు ఎన్నికయ్యారు. నూతన కార్యవర్గానికి పలువురు అభినందనలు తెలిపారు.

యానాం వార్తలు



కార్మికులతో సిఐటియు జిల్లా కార్యదర్శి దుర్గాప్రసాద్

కార్మిక సమస్యలు పరిష్కరించకుంటే సమ్మె

యానాం నియోజకవర్గ పరిధిలో అడవి పొలం గ్రామంలో ఉన్న రుంగ్త ఇరిగేషన్ లిమిటెడ్‌లో పనిచేస్తున్న కార్మికుల సమస్యలను పరిష్కరించాలన లేకుంటే సమ్మెకు దిగుతామని సిఐటియు జిల్లా కార్యదర్శి జి.దుర్గాప్రసాద్ స్పష్టం చేశారు. ఈ మేరకు కార్మికులతో కలిసి ఆయన బుధవారం యానాంలోని లేబర్ ఇన్‌స్పెక్టర్‌ను కలిశారు. కార్మికుల సమస్యలను వివరించారు. దీనికి ఆయన స్పందించారు. శుక్రవారం ఉదయం 10 గంటలకు యాజమాన్యంతో సమావేశం నిర్వహించి సమస్యలకు పరిష్కారం చూపుతామని లేబర్ ఇన్‌స్పెక్టర్ తెలిపినట్టు దుర్గాప్రసాద్ చెప్పారు. కార్మికుల శ్రమను గుర్తించి యాజమాన్యం సానుకూలంగా స్పందించాలని ఆయన కోరారు. డిమాండ్లను నెరవేర్చకుంటే కార్మికులందరూ సమ్మెకు సిద్ధంగా ఉన్నారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సూర్యనారాయణ, నాగేశ్వరరావు, మట్టా ప్రసాద్, మధుబాబు, సత్యనారాయణ, రాజశేఖర్, సుబ్బరాజు, నాగేశ్వరరావు, శ్రీను పాల్గొన్నారు.



ఎంఎల్ఎ అశోక్, మల్లాడి వాగ్వాదం

పింఛన్ల పంపిణీలో ఉద్రిక్తత

ఎంఎల్ఎ అశోక్, మల్లాడి వాగ్వాదం

ప్రివిలేజ్ కమిటీకి ఫిర్యాదు చేస్తా : ఎంఎల్ఎ గొల్లపల్లి

పుదుచ్చేరి ప్రభుత్వం కొత్తగా మంజూరు చేసిన వద్ధాప్య, వితంతు పింఛన్లు పంపిణీ కార్యక్రమంలో బుధవారం ఎంఎల్ఎ గొల్లపల్లి శ్రీనివాస్‌అశోక్, మాజీ మంత్రి మల్లాడి కృష్ణారావుల మధ్య తీవ్ర వాగ్వాదం చోటు చేసుకుంది. దీంతో అక్కడ ఉద్రిక్తత చోటు చేసుకుంది. తాను చేసిన నిరాహారదీక్షా ఫలితంగా ప్రభుత్వం 550 మందికి వధాప్య, వితంతు పింఛన్లను మంజూరు చేసిందని, ఎంఎల్ఎ హోదాలో పింఛన్లు పంపిణీ తానే చేయాల్సి ఉందని, ప్రొటోకాల్ నిబంధనలకు విరుద్ధంగా ఈ కార్యక్రమానికి మల్లాడి కృష్ణారావు ఎందుకు వచ్చారని ఎంఎల్ఎ అశోక్ ప్రశ్నించడంతో వాగ్వాదం చోటు చేసుకుంది. దీంతో అక్కడే ఉన్న ఆర్ఎఒ మునిస్వామి ఇద్దరికి నచ్చజెప్పే ప్రయత్నం చేశారు. ప్రొటోకాల్‌కు విరుద్ధంగా సమావేశానికి వచ్చినప్పటికీ తాను మల్లాడిని గౌరవించానని, పంపిణీ జరుగుతున్న సమయంలో లబ్ధిదారులు తన వద్దకు వచ్చి పింఛనుపత్రం స్వీకరిస్తుంటే మల్లాడి అడ్డుకుని తనవద్దకే లబ్ధిదారులను పంపాలని అనడం ఎంతవరకు సబబు అని ఆయన ప్రశ్నించారు. ప్రొటోకాల్‌కు విరుద్ధంగా వ్యవహరిస్తున్న అధికారుల తీరుపై పుదుచ్చేరి అసెంబ్లీ ప్రివిలేజ్ కమిటీకి ఫిర్యాదు చేయనున్నట్లు ఎంఎల్ఎ అశోక్ తెలిపారు. అనంతరం లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎఒ మునిస్వామి, సాంఘిక సంక్షేమ శాఖ అధికారి రెయ్యా శ్రీనివాస్, ఎస్‌పి రఘునాయగం తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా లూర్ధుమాత మహోత్సవం

కేంద్రపాలిత ప్రాంతమైన యానాం రోమన్ కేథలిక్ చర్చ్‌లో లూర్ధుమాత యాత్ర మహోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చర్చిఫాదర్ మరియాదాస్ మాట్లాడుతూ ఈ ఉత్సవానికి క్రైస్తవులే కాకుండా కుల మతాలకతీతంగా ప్రజలందరూ వచ్చి ప్రార్థనలు చేసి కొవ్వొత్తులు వెలిగిస్తారని తెలిపారు. ప్రత్యేకంగా అలంకరించిన వాహనంపై లూర్ధుమాతను ప్రతిష్ఠించి రాత్రి 8 గంటలకు ఊరేగించారు.

విద్యార్థుల ప్రగతిపై దృష్టి సారించాలి

ప్రజాశక్తి- తాళ్లరేవు

ప్రతీ విద్యార్థి ప్రగతిపై ఉపాధ్యాయులు దృష్టి సారించాలని సమగ్ర శిక్ష సిఎంఒ చామంతి నాగేశ్వరరావు అన్నారు. తాళ్లరేవులోని పలు పాఠశాలలను ఆయన బుధవారం సందర్శించారు. తాళ్లరేవు మండలంలో జై భీమ్ పేట ప్రాథమిక పాఠశాలలో ఫిజియోథెరపీ క్యాంపును ఆయన పరిశీలించారు. పి.మల్లవరం హై స్కూల్‌ను సందర్శించి వర్క్ బుక్స్, నోట్స్, ఎండిఎం, జెవికె ఐటమ్స్, టీచర్ డైరీ లెసన్ ప్లాన్స్, పరిశీలించి ఉపాధ్యాయులకు పలు సూచనలు సలహాలు అందించారు.